

గుమ్మంలో ప్రత్యక్షమైన బావమరిది శ్రీధర్‌ను చూచి ఆశ్చర్యపోయాడు రాజారావు. శ్రీధర్ హైదరాబాద్‌లో పనిచేస్తున్న ఒక ఉద్యో[illegible] అతని చెల్లెలైన వనజను రెండు సంవత్సర[illegible] క్రితం రాజారావు వివాహం చేసుకున్నాడు.

"ఏం బావా! అంతా క్షేమమేనా?" అంటూ నవ్వుతూ అడిగాడు శ్రీధర్ రాజారావుని.

రాజారావు మాటాడలేదు. నిశ్శబ్దంగా ఉండిపోయాడు. అతడు కోపంతో ఉన్నాడని గ్రహించాడు శ్రీధర్. నెమ్మదిగా కుర్చీలో కూర్చుని, చుట్టూ పరికించి చూశాడు. గది అంతా దుమ్ము, ధూళి, సిగరెట్‌పీకలూ వ్యర్థాలతో నిండి ఉంది. డైనింగ్ [illegible] గిన్నెలన్నీ [illegible], [illegible]

# మారిన మనసు

—ఆర్. మనోహర్‌రావు

బండగా పడి ఉన్నాయి. మధ్యగా వాలుకుర్చీలో కాళ్ళు జార్చి కూర్చుని ఉన్నాడు రాజారావు.

అంతా చూసిన తరవాత తన బావగారు ఎటువంటి ఆలోచనలతో మథనపడుతున్నాడో కొంతవరకు అర్థం చేసుకొన్నాడు శ్రీధర్. ఎంతటి విద్యావంతుడైన వ్యక్తి అయినా మనస్తాపానికి గురిఅయితే, ఎలా మారి పోతాడో, దానినించి తట్టుకోవడం ఎంత కష్టమో ఊహించుకున్నాడు. మెల్లిగా సంభాషణ ప్రారంభించాడు శ్రీధర్.

"చూడండి, బావగారూ! మనం విద్యావంతులం· పైపెచ్చు అంతో ఇంతో అనుభవాన్ని గడించినవాళ్లం· జీవితంలోని కష్టసుఖాల్ని అనుభవించాము. సంసారాన్ని చక్కదిద్దుకోవడమనేది మన చేతుల్లో ఉన్నటువంటిది... మీరు పెద్దవారు. మీకు చెప్పేవాణ్ణి కాదు. కానీ!..." అంటూ సందిగ్ధంగా చూశాడు రాజారావువైపు శ్రీధర్.

"ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకోయ్? చెప్పేదేదో సూటిగా చెప్పి, వచ్చిన దారిని పోక..." విసుగ్గా, కాస్త కోపంతో అన్నాడు రాజారావు కుర్చీలోంచి లేస్తూ.

"అదే చెప్పుకు వస్తున్నాను, బావా! మీ రలా కోపానికి వస్తే నే చెప్పలేను. ప్రత్యేకంగా ఈ విషయం చెప్పడానికే నేను అంత దూరంనించి వచ్చింది. మీ రలా కూర్చోండి!" అంటూ కుర్చీ చూపాడు శ్రీధర్.

"లోకంలో విభిన్నతత్త్వాలుగల వ్యక్తులుంటారు, బావా! అందులో నా చెల్లెలు వనజ ఒకతె! చిన్నప్పటినించీ దాని తత్త్వమే వేరు. సర్దుకుపోగల వ్యక్తిత్వం గానీ, సహించే ఓర్పుగానీ, అణకువగా ఉండే స్వభావం గానీ దానికి అలవడలేదు. బాల్యంనించీ అది అంతే! ఈ మంకుపట్టూ, మొండితనం చూచి ఒక్కొక్కసారి అమ్మ అంటూండేది:, 'ఇది భర్తతో ఎలా కాపరం చేస్తుందోగానీ, ఒక్క మాటా ఓర్చుకుని చచ్చే స్వభావం కాదుగదా!' అని.

"అందువల్ల నేను చెప్పుకొచ్చేదేమంటే నిన్నటిరోజు మీపై అలిగి, నా దగ్గిరికి వచ్చిన వనజపైన మీకు తప్పకుండా కోపం వచ్చి ఉంటుంది. అది మిమ్మల్ని చూడగానే తెలిసిపోయింది. సంసారంలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా సర్దుకుపోవలసిన బాధ్యత భార్యాభర్తలిద్దరిపైనా ఉంటుంది. పోతే, ఒకరు బలహీనులే కావచ్చు. కష్టనిష్ఠురాలకు తట్టుకునేంత మనోదార్ఢ్యం గానీ, ఆడంబర జీవితానికి తల ఒగ్గని వివేకంగానీ ఉండకపోవచ్చు. . ." అంటూండగానే రాజారావు విసుక్కుంటూ,

"అదంతా మీ చెల్లెలుగారికి చెప్పలేవుటోయ్, బుద్ధిమంతుడివైతే! ఇక్కడెందుకు ఈ ఉపన్యాసాలన్నీ, ఉత్త కంఠశోష తప్ప" అన్నాడు కాస్త తగ్గుస్వరంలో.

రాజారావు కంఠస్వరంలోని మెత్తదనాన్ని గమనించేసరికి శ్రీధర్‌కి కాస్త ధైర్యం పుంజుకొంది. కంఠాన్ని సవరించుకొని మళ్లీ చెప్పసాగాడు:

"తప్పకుండా చెబుతాను, బావా! చెప్పడమే కాదు, వనజని నెల రోజుల్లో తిరిగి ఇక్కడికి ప్రయాణం కట్టించేందుకు సర్వవిధాలా ప్రయత్నించే పూచీ నాది. దాని విషయంలో మీరేమీ గాభరా పడకండి. కాని, ఈ విషయంలో నాకు మీ సహకారం చాలా అవసరం. అది ఏ విధంగా అవసరమో మీకు లెటర్‌ద్వారా తెలియజేస్తాను.

"బావా! వనజ నాకు తోబుట్టువూ, మీకు భార్యా అయినందుకు దాన్ని సంస్కరించి, అదొక వ్యక్తిత్వాన్ని గుర్తించుకొని సంసారాన్ని దిద్దుకోగల శక్తి నివ్వవలసిన బాధ్యత మన ఇద్దరిపైనా ఉంది. ఏమంటారు?". . . అంటూ ప్రశ్నార్థకంగా చూశాడు శ్రీధర్ రాజారావువేపు.

రాజారావు కళ్లలో వెలుగు ఆశాకిరణంలా వెలిగింది. శ్రీధర్‌వైపు తిరిగి నెమ్మదిగా అన్నాడు:

"శ్రీధర్! నాకు మాత్రం నా బాధ్యత ఎంత ఉందో తెలియదనుకుంటున్నావా? ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలెంత హీనస్థితికి వస్తాయో మనం చూస్తున్నాం గదా! అటువంటప్పుడు వనజ మితిమీరి ఖర్చు చేయడం చూసి, చిన్నప్పటినించీ వస్తువు విలవా, డబ్బు పట్ల ఉండే వ్యామోహం క్షుణ్ణంగా తెలిసిన నా మనస్సు సహించలేకపోయింది. నెలకు పదేసి సినిమాలకుగానీ, వందలేసి రూపాయల ఖరీదైన చీరలకుగానీ అయే ఖర్చు మన మధ్యతరగతి కుటుంబాలకు సరిపడేదేనా, చెప్పు!

"ఆ రోజు నాకు నిజంగా కోపం వచ్చింది. ఆపుకోలేకపోయాను. రోజంతా కష్టపడి ఆఫీసులో పనిచేసి, బజార్లో ఏమాత్రం దుబారా ఖర్చు చేయకుండా అవసరమైన వస్తువులు కొంటానికి మాత్రమే నేను డబ్బు వాడుతూంటే, నీ చెల్లెలు ఇంట్లో ఉన్న వంద రూపాయలతో బజారుకెళ్లి చీర కొనుక్కుంది, పెట్టెలనిండా ఎన్నో చీరలు ఇంట్లో ఉండగా! మన జీవన ప్రమాణాలే అంతంతగా ఉన్నప్పుడు, అది తలకు మించిన ఖర్చు కాదేమో నువ్వు ఊహించుకో! నేను తలుచుకుంటే ఈ నూలు గుడ్డల పాంట్లూ, షర్టులూ పోయి టెరిలినులాంటి గుడ్డలు వచ్చేవికావా! సహించలేని తలబిరుసుతనం ఆడదానికి పనికివస్తుందా?

"అదీగాక, నా పట్ల అణకువా, సభ్యతలను చూపకపోవడమేగాక, 'సంసార పక్షంగా నడవాలంటే ఈ దుబారాఖర్చులు, మానాలి' నీ పని బోధిస్తున్నా వినకుండా మూర్ఖిస్తే ఇక నేను చెప్పేదేముంది! ఒళ్లు తెలియని ఆవేశంలో ఒక్క చెంపదెబ్బ పెట్టాను. దాంతో రెచ్చిపోయింది వనజ. 'ఈ ఇంట్లో నాకు ఏ మాత్రం స్వాతంత్ర్యం లేదు. కేవలం బానిసగా నేను [illegible]' అంటూ కోపంతో ప్రయాణం కట్టింది."

ఆదాయాన్నిబట్టి ఖర్చుచేసుకోవడం ఆలుమగలకిద్దరికీ అవసరమే. ఏ ఒక్కరు దుబారాకు దిగినా బాధలు తప్పవు. చిన్న చిన్న కలహాలు కారణంగా భర్తను విడిచి పుట్టింటికి వెళ్లిన స్త్రీ సుఖపడడం అన్నది కల్ల. పెళ్లి కానంతవరకే ఆడపిల్లకు పుట్టిల్లు ... ఒకసారి మెట్టినింట్లో కాలు పెట్టిన ఆడకూతురికి భర్తే సర్వస్వం.

క్షణంసేపు ఆగాడు రాజారావు.

"నా సంసారపు గొడవలన్నీ చెప్పుకోవడం నాకు మూర్ఖంగానే అనిపిస్తున్నా తప్పనిసరి అయింది. నీ సానుభూతి, సహకారము నాకు ఇప్పట్లో ఎంతైనా అవసరం. చూడు, వనజ లేని ఇల్లు ఎలా వెలవెల బోతూందో!" అంటూ దిగులుగా చుట్టూ చూస్తూ అన్నాడు రాజారావు.

అతని దీనావస్థనూ, అసహాయతనూ చూస్తూంటే అతనిపైన జాలీ, చెల్లెలుపైన కోపమూ వచ్చాయి శ్రీధర్‌కు.

"ఇక మీరు దిగులుపడకండి, బావా! మీలాంటి గుణవంతుడు, సంస్కార హృదయుడు అయినటువంటి వాణ్ణి భర్తగా పొందడంలో ఉన్న అదృష్టం వనజ గ్రహించలేకపోవడం కేవలం దాని దురదృష్టం. వనజ తప్పకుండా మీ దగ్గిరికి వస్తుంది. అప్పుడు మాత్రం ఆమెను మీరు హృదయపూర్వకంగా ఆహ్వానించాలి. ఆదరంతో అభిమానించాలి. ఆమె పశ్చాత్తాప హృదయానికి అలసట తీరనివ్వాలి.

"వివాహం నూరేళ్ల పంట కదూ, బావా! అందులో ప్రాశస్త్యాన్ని గుర్తించి, కొన్ని రోజులు ఓపిక పట్టాలని కోరుతున్నాను. మీ మనసులో ఈ విషయాని కెలాటి అపార్థాలకు తావు లేకుండా ఉండటమే నాకు కావలసింది. ఇక నేను వెళతాను. సెలవు" అంటూ నమస్కరిస్తూ లేచాడు శ్రీధర్.

రాజారావు ఏమీ మాట్లాడకుండానే కుర్చీలోంచి గుమ్మంవరకూ వచ్చాడు సాగనంపడానికి. అతని మనస్సులో భావాలు ఉద్వేగంతో లేస్తూ పడుతూన్నాయి. నిశ్శబ్దం తాండవిస్తూన్న ఇంట్లో ఉండటానికి మనస్కరించక ఇంటికి తాళంవేసి తానూ బజారున పడ్డాడు రాజారావు.

## 2

తాను వచ్చి రెండు, మూడు వారాలు గడిచినా, ఆ చర్యల్లో, ఉనికిలో మార్పు కనిపించలేదు వనజకు. ఉదయమే లేవడం, భోజనం కాగానే దినపత్రికలన్నీ తిరగేసి, చివరకు విసుగేస్తే బజారంతా కలయ దిరుగుతూ, ఉద్యోగ ప్రయత్నాలు చేయడం — ఇదీ కార్యక్రమం.

"నా కేదైనా ఉద్యోగం చూసిపెట్టు. ఎలాంటిదైనా సరే చేస్తానన్నయ్యా!" అని అడిగింది శ్రీధర్‌ని. కాని, అతడేమీ ప్రయత్నం చేస్తున్నట్టు కనిపించడం లేదు వనజకి. చిన్నతనంలో తనని, "చెల్లాయ్! చెల్లాయ్!" అంటూ ప్రేమగా పిలుస్తూ, తనతో ఆడుతూ పాడుతూ, తనను ప్రాణంకంటే మిన్నగా చూసిన

వనజ భర్తని చూస్తూనే వణికిపోయింది. ఆమెలో భయం కలిగిందిప్పుడు. తాను అన్నయ్య దగ్గిరకి వెళ్లి ఏం చేసింది? అన్న వివరాలేమైనా నిలదీసి అడుగుతాడేమో నని అనుమానపడింది. అడిగితే, ఏమి చెప్పటం?

రాజారావు అడగలేదు. అందువల్ల వనజ క్రమ క్రమంగా ఆ విషయాలే మరిచిపోయింది. ఇంటి పనుల్లో మునిగిపోయింది.

రాజారావు కొంత గాంభీర్యాన్ని అలవాటు చేసుకున్నాడు, ముఖ్యంగా భార్యపట్ల. తాను అతి చనువుగా, మంచిగా ఉండటంవల్లనే ఇంత రాద్ధాంతం జరగడానికి కారణమనుకున్నాడు.

కాని, వెంటనే అతనికి ఆ రోజున శ్రీధర్ తనతో అన్న మాటలు జ్ఞప్తికొచ్చాయి. ఏ రోజైనా వనజ వస్తే హృదయపూర్వకంగా ఆదరించమని కోరాడు అతడు. ఆ ఊహ రాగానే మరునాడు వనజను సినిమాకు బయలుదేరదీశాడు రాజారావు.

త్రోవలో ఆమె కిష్టమైన మల్లెపూలూ, చేమంతి వగైరాలు కొనడమేగాక షాపింగ్ నెపంతో బజారుకి వెళ్లి ఆమెకు కావలసిన, ఆమె సెలక్టు చేసిన ఒకటి, రెండు చీరలు కొన్నాడుకూడా.

వనజ కిప్పుడు భర్తలో తానూహించిన దానికి వెయ్యి రెట్లు మంచితనం అధికంగా కనపడసాగింది. ఆమె హృదయం సంతోషంతో నిండిపోయింది. గడిచిన దంతా ఒక పీడ కలలా భావించింది ఆమె. రాజారావు ఆమె కంటి కిప్పుడు దైవసమానంగా అగుపించాడు. అతని కిష్టమయినప్పుడు తప్ప, తనకు తానుగా క్లబ్బులకు గానీ, సినిమాలకుగానీ పోగూడదని గట్టిగా నిర్ణయించుకుంది వనజ. కాని, రాజారావు తనతో మనసు విప్పి మాట్లాడకపోవడమనే విషయం ఆమెను గట్టిగా బాధించింది. అతని నిశ్చలత ఆమెను భయపెట్టింది. భార్యాభర్తలమధ్య ఈ రకమైన వాతావరణం అలానే ఉండిపోయింది.

## 4

వనజ వచ్చిన రెండు, మూడు రోజుల తరవాత రాజారావు ఆఫీసు అడ్రస్‌పై తన పేరున వచ్చిన లెటర్ చూశాడు. అది బావమరిది శ్రీధర్‌వద్దనుండి వచ్చింది. చించి చూశాడు. చదువుతూన్నప్పుడు అతని ముఖంలో ఆశ్చర్యంతోపాటు నవ్వుకుంటున్న చిహ్నాలు మెరిశాయి.

మరునాడు ఏదో పనిమీద ఇంటిముందు వసారాలో నిల్చున్న వనజ, శ్రీధర్ అన్నయ్య దూరంనుంచి వస్తూండటం గమనించి ముఖం ముడిచింది. తా నిక్కడికి వచ్చేసమయంలో, "నేను వెళ్తున్నానన్నయ్యా!" అంటే, "సరే!" అనేసి వెళ్లిపోయాడు. స్టేషన్‌వరకూ దిగబెడతాడేమో ననుకుంది. "అకస్మాత్తుగా ప్రయాణం కట్టావేమిటి. వారం రోజు లుండిపో!" అని మాటవరసకైనా అనలేదు అతడు. ఆ నిరాదరణా, నిర్లక్ష్యం ఆమె నమితంగా బాధిస్తున్నది. అన్నయ్య పూర్తిగా మారిపోయాడనుకుంది వనజ.

ఎప్పుడూ పండో, ఫలమో ఏదో పట్టుకుని వచ్చేవాడు. కాని, ఈసారి వట్టి చేతులతో వస్తూన్న అన్నయ్యను చూసి వనజ మనసు చిన్నబోయింది. శ్రీధర్ పూర్వపు ఆప్యాయతకూ, ఇప్పటి ప్రవర్తనకూ అసలు సంబంధమే లేదనుకుంది ఆమె. తా నతని ఇంట్లో పొందిన పరాభవం మూలంగా శ్రీధర్‌ను హృదయపూర్వకంగా ఆహ్వానించలేకపోయింది.

శ్రీధర్ లోనికి వచ్చి వనజను, "బాగున్నావా, చెల్లాయ్!" అంటూ పలకరించాడు.

"ఆఁ! వదినా, పిల్లలూ క్షేమమేనా?..." అని ముక్తసరిగా అడిగింది వనజ.

సాయంత్రం రాజారావు ఆఫీసునుండి ఇంటికి తిరిగి వచ్చేసరికి శ్రీధర్ టిఫిన్ పూర్తిచేసి కూర్చున్నాడు.

"అరే! శ్రీధర్! ఎప్పుడు వచ్చావోయ్?" అంటూ సాదరంగా ప్రశ్నిస్తూ ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు రాజారావు.

"చాలా సేపైంది నేను వచ్చి, బావా! నేను ఒక ముఖ్యమైన పనిమీద మీతో మాట్లాడదామని వచ్చాను" అన్నాడు శ్రీధర్.

'అన్నయ్య కింత అర్జంటు పని ఈయనగారితో ఏమిటా?' అనుకుంటూ టీ తేవడానికి లోనికి వెళ్లింది వనజ.

చెల్లెలు లోనికి వెళ్లటం చూసి, శ్రీధర్ మెల్లిగా రాజారావుని, "నేను వ్రాసిన లెటర్ అందిందా, బావా?" అని అడిగాడు.

> **సంతోషం**
>
> సంతోషం విచారంకంటె దివ్యమైనది. సంతోషం ఆహారంవంటిది, విషాదం ఔషధంవంటిది కావటమే అందుకు కారణం.
>
> — హెచ్. డబ్ల్యు. బీచర్

"అందిందనుకో! కాని ఇదంతా ఏమిటోయ్ మళ్లీ..." అని అనబోతూ వనజ రెండు టీ కప్పులతో వస్తూండటం చూసి నిశ్శబ్దంగా ఉండిపోయాడు రాజారావు.

ఇరువురూ టీ త్రాగారు. వాతావరణం నిశ్శబ్దంగా మారిపోవటం చూసి, వనజ హృదయం ఎందుకో బెంబేలుపడింది.

"ఆ రోజు చెల్లాయి నా దగ్గిరికి వచ్చిన రోజుల్లో, మీకు అర్జంటుగా కావలసివచ్చిన వేయి రూపాయలు విశ్వప్రయత్నం చేసి ఇచ్చాను కదా, బావా! ఇప్పుడు ఆ రూపాయలు బదులు ఇచ్చిన మార్వాడీ నా ఇంటికి వచ్చి కూర్చున్నాడు, తక్షణం బాకీ చెల్లించమని, ఇచ్చే గడువు దాటిపోయిందని. అందువల్ల నేను నీ దగ్గిరికి రావలసి వచ్చింది. ఎలాగైనా ఈ రెండు రోజుల్లో అవి సర్దావంటే నేను బతికి బయటపడతాను, బావా!" అని వినయంగా అసలు విషయం బయటపెట్టాడు శ్రీధర్.

"ఉన్నట్టుండి ఇంత అర్జంటుగా తెమ్మంటే ఎక్కడినుండి తెచ్చేది? అయినా నా దగ్గిర అంత సొమ్మెంటూ ఉంటేనా ఇచ్చేది? నీ వచ్చిన ఆ వేయి రూపాయలు అప్పుడే బాకీ ఉన్న సెట్టికి ఇచ్చివేశాను. ఇప్పుడు నే నడిగితే ఇచ్చేవాళ్లు ఒక్కరూ లేరు. పైగా, నెల కింత వెనకేసుకొస్తున్న డబ్బుకూడా నీ ముద్దుల చెల్లెలి విలాసాలకూ, కులాసాలకీ సరిపోయింది..." అంటూ నిర్విచారంగా సిగరెట్టు కాల్చసాగాడు రాజారావు.

శ్రీధర్‌కి తల కొట్టేసినట్లయింది. అతని మొహం కోపంతో ఎరుపెక్కింది.

"బావా! అవసరం ఉన్నప్పుడు బతిమిలాడుతూ తీసుకోవడం, తీరా ఇప్పుడు అవసరం తీరిన తరవాత ఈ విధంగా ఎగవేయటం కేవలం నాకు ద్రోహం చేయపూనడమే తప్ప మరొకటి కాదు. ఆ నాడు వనజ మొహం చూసి ఇచ్చానే కాని లేకుంటేనా!"... అంటూ మరి మాట్లాడలేకపోయాడు శ్రీధర్.

రాజారావు అపహాస్యంగా నవ్వుతూ, "అయినప్పుడు నీ చెల్లెలి ద్వారా నాకు ఒక కట్నంలా ఆ రూపాయలిచ్చావని ఎందు కనుకోగూడదు?" ఎగతాళి జోడిస్తూ అన్నాడు.

శ్రీధర్‌కు మండుకొచ్చింది.

"బావా! మీలాంటివే మా సంసారాలనీ మీ రెందుకనుకోగూడదు? అన్నమాట నిలుపుకోలేని మీరు, అవసరానికి ఆదుకున్న వ్యక్తిపట్ల కృతజ్ఞత చూపక పోవటమేగాక నమ్మకద్రోహం తలపెడుతున్నారు. ఛీ! మీరు ఆదర్శప్రాయులనీ, విద్యావంతులనీ గౌరవించి మోసపోయాను. మీ రింత సంస్కారహీనులనుకోలేదు. ఇంత నైచ్యానికి పాల్పడతారని నేను ఎన్నడూ ఊహించలేదు. ..." ఇంకా శ్రీధర్ ఏదో అనబోగా, "శ్రీధర్!" అంటూ గద్దింపుగా అరిచాడు రాజారావు.

"నా ఇంట్లో నన్నవమానిస్తున్నావు. ముష్టి వెయ్యి రూపాయల కోసం ఇష్టం వచ్చినట్టు ప్రేలకు! ఒకే మాట చెబుతున్నాను. నా దగ్గిర అంత డబ్బు లేదు. అందువల్ల నీ కిచ్చేదీ లేదు. కావాలంటే ఆడపడుచు కట్నంక్రింద లెక్కచూసుకో! అంతే!... ఇకవెళ్లు!"... అంటూ లేచి లోనికి వెళ్లబోయాడు అతడు.

శ్రీధర్‌కు దిక్కుతోచకుండా పోయింది. అతడు ఆవేశంలో లోనికి వెళ్లబోతున్న రాజారావుని చేయి బట్టి ఆపుతూ, "బావా! ఇప్పుడా మార్వాడీవాడు నా ఇంటివద్ద కూర్చున్నాడు. నేను అతడి కేం జవాబు చెప్పాలి? ఎక్కడినుండి తేవాలి నే నా డబ్బును? మీ దగ్గిర ఉందో లేదో నా కనవసరం. మర్యాదగా ఇస్తారా, లేదా?" అంటూ రాజారావు షర్టు కాలర్ గట్టిగా పట్టాడు.

ఇదంతా చూస్తున్న వనజ ఇక సహించలేకపోయింది. వేగంగా వచ్చి శ్రీధర్ చేతుల్ని తీసిపారవేసి, అతన్ని వెనక్కి నెట్టి తీవ్రంగా అన్నయ్యవైపు చూస్తూ అంది:

"అన్నయ్యా! ఆయన్ని కాదు అడగవలసింది. నన్నడుగు. నే నిస్తాను రా నీకు కావలసినంత డబ్బు. అది తీసుకుని మర్యాదగా మాట్లాడకుండా వెళ్లు. ఆయన్ని మరో మాట అన్నావంటే నా మీద ఒట్టు" అంటూ విసురుగా తన మెళ్లోని నెక్లెస్ తీసి, "ఇదుగో! ఈ నెక్లెస్ తీసుకుని నీ కిష్టం వచ్చినంత చేసుకో! పో. నీ మొహం చూపించకు" అంటూ వెనుదిరిగి కారుతూన్న కన్నీళ్లను పైటచెంగుతో తుడుచుకోసాగింది వనజ.

శ్రీధర్ తన చేతిలో ఉన్న నెక్లెస్‌వైపూ, చెల్లెలివైపూ, అప్రతిభుడై చూస్తున్న బావగారివైపూ చూశాడు. అతనికి హృదయంలో ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలగసాగింది. మనస్సు సంతృప్తితో

ఉంలాడింది. కళ్లలో నీళ్లు చిప్పిలాయి. "చెల్లాయ్!" అంటూ ప్రేమగా పిలిచాడు శ్రీధర్ చెల్లెలిని.

కానీ, వనజ వెనుదిరిగి చూడలేదు.

"'ఈ నెక్లెను నీ పెళ్లినాడు పెట్టుకొన్నటు వంటిది కదమ్మా! చూడూ! ఏ భర్తనైతే ఆ నాడు వ్యతిరేకించి, త్యజించి వెళ్లివచ్చావో, ఆ భర్తకోసమే నీ అన్నయ్యనుకూడా ఎదిరించి, పెట్టుకొంటున్న నగల్ని కూడా లెక్కించకుండా ఇవ్వగలిగావే! అంతటి ప్రేమా, అనురాగం ఉంటాయమ్మా భార్యాభర్తలమధ్య! అది నీవు తెలుసుకునేందుకే ఈ నాటకమాడాము నేను, బావా కలిసి!" అని శ్రీధర్ అంటూండగానే, "నాటకమా!" అంటూ ఆశ్చర్యంతో తిరిగి చూసింది వనజ.

"అవును, వనజా! శ్రీధర్‌వద్ద వేయి రూపాయలు తీసుకోడం అనేది పొర్తిగా మాటికి మారుపేళ్ళ అబద్ధం! అసలు ఈ నాటకమంతా నడిపించింది మీ అన్నయ్య. మనిద్దరం అందులో పాత్రధారులం. నిన్న నా కొక లెటర్ వ్రాశాడు శ్రీధర్. అందులో తాను ఈ రోజు వస్తున్నట్లు, నే నా సమయంలో ఏమేం చేయాలో వివరిస్తూ వ్రాశాడు. కావాలంటే చదువుకో. . ." అంటూ జేబులోంచి లెటర్ తీసి ఇచ్చాడు వనజకు రాజారావు.

అది చదువుకొని వనజ చిరుకోపంతో, చిన్నగా సిగ్గుపడుతూ, "నీ కేం పుట్టిందని నన్నేడిపించా వన్నయ్యా?" అంది. తను బయటపడిపోవడం ఆమెకు ఎక్కడలేని బిడియం తెప్పించింది.

శ్రీధర్ నవ్వుతూ, "అంతే కాదమ్మా! నీవు నా దగ్గిరికి వచ్చిన తరవాత నేను బావగారిని కలుసుకున్నాను. ఆయన్ని నీ విషయంలో సమాధాన పరిచాను. నీ వదినకు కూడా ఇందులో పాత్ర ఉంది. నీవు బెదిరి పారివచ్చేలా, పరివర్తన చెందేలా మాట లంటేగానీ కావుండదని కేవలం నీ సంసారక్షేమం కోసమే వదిన అలా మాటిపోటి మాట లనిచ్చాను. చీరలు నీకూ, దానికీ అలా ఏరి తేవడం, సినిమాకు పోయినప్పుడు చేసిన గొడవా ... ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసింది. అలా చేస్తేగానీ నీకు బావగారి విలువా, సంసారంలోని ప్రాశస్త్యం అర్థం కావనుకొని కూడబలుక్కొని చేసిన పనులివి.

"చెల్లాయ్! నీలో ఎంత మార్పు వచ్చిందో నే నిప్పుడు కళ్లారా చూడగలుగుతున్నాను. నీ పక్కన నా నిరాదరణ మూలంగా ఎంత ఆవేదనపడ్డావో అంత ఆవేదనా, దుఃఖం నేనూ అనుభవించాను. నాతోబాటు నీ వదినా బాధ పడింది. నేను వచ్చేటప్పుడు 'తా నన్న మాటలకు తనని వదినను క్షమించమన్నానని చెప్పం'డంటూ పరితపించింది.

"అమ్మా, నాన్నలేగాని బ్రతికిఉంటే నీవు చేసిన పనికి ఎంతో బాధపడి ఉండేవారు. చెల్లాయ్! గౌరవప్రదమైన కుటుంబంలో పుట్టికూడా ఇలాంటి తప్పటడుగులు వేయడం అంత మంచిది కాదు. బావలాంటి సద్గుణుడూ, నిరాడంబరి నీ భర్త కావడం కేవలం నీ అదృష్టం అనుకో! ఇక నావల్ల ఏదైనా అపరాధం జరిగితే, నీ మనస్సు నొచ్చినట్లయితే చిన్నప్పుడు నేను నిన్ను గుంజీలు తీయించినట్లు ఇప్పుడు నన్ను తీయించు!" అంటూ చెల్లెలి చేతిలో నెక్లెస్‌ని ఉంచాడు శ్రీధర్.


వనజకు శ్రీధర్‌ను చూస్తుంటే అతని కళ్లలో తలిదండ్రుల రూపాల్ని చూస్తున్నట్లనిపించింది. తను చిన్నప్పుడు ఏదేనా తప్పు చేస్తే అన్నయ్య గుంజీలు తీయిస్తూ ఏడిపించటం లీలగా మనసులో మెరిసింది. తన కోసం అన్నయ్య ఎంతగా పాటుపడ్డాడో, ఆవేదన చెందాడో, తనంటే ఎంత వాత్సల్యమో! 'అటువంటి అన్నయ్యనా తాను అపార్థం చేసుకొంది?' అనుకుం దామె.

"మొత్తానికి నీవూ, నీ బావా నన్నొక ఆటాడించా రన్నయ్యా! నాకు నిజంగానే బుద్ధి వచ్చింది. అన్నట్టు, వదిన నన్నట్లో అపార్థం చేసుకున్న మాట వాస్తవమే. నీవు వెళ్లిన తరవాత 'నే నేమీ అనుకోవడం లేదనీ, పైగా, అలాంటి సుగుణవంతురాలైన వదినా, నేనంటే ప్రాణం ఇచ్చే అన్నయ్యా దొరకడం నా అదృష్టంగా భావించడమేగాక, చాలా గర్విస్తున్నాననికూడా వదినతో చెప్పన్నయ్యా!" అంది వనజ.

శ్రీధర్ రాజారావుకేసి చూస్తూ, "బావా! గ్రీష్మం వెళ్లి వసంతం వచ్చినట్లనిపిస్తూంది. రేపు ఉదయం ఆఫీసు కెళ్లాలి! అందువల్ల ఇక నే వెళతాను" అంటూ వనజతో, "నీ హృదయ పరివర్తనకు చాలా సంతోషంగా ఉంది, చెల్లాయ్! వదిన ఈ వార్త వినటానికి ఆత్ర పడుతూంది అక్కడ! వస్తా" అంటూ శ్రీధర్ త్వరత్వరగా వెళ్లిపోయాడు.

క్రమక్రమంగా కనిపించకుండా పోతూన్న అన్నయ్యని కళ్లప్పగించి చూస్తూన్న వనజ, తన భుజంపై భర్త చేయి పడటంతో ఉలిక్కిపడింది. తనవైపే అనురాగ పూరితంగా చూస్తూన్న రాజారావుని చూసి, సిగ్గుపడిపోయి పసిపాపలా అతని చేతుల్లో ఒదిగిపోయింది వనజ. ★

ప్రసిద్ధి చెందిన భారత్ వారి పేము కుర్చీలు ప్రతి ఇంటా, ఆఫీసులో తప్పక ఉండవలసినవి.



శ్రీ జయభారతం అండ్ కం. (రిజిష్టర్డు)
182, ఆర్. హెచ్. రోడ్డు, మద్రాసు—14.
ఆర్డర్లతో 50% అడ్వాన్సు తప్పక పంపవలెను. ముఖ్యమైన అన్నిటౌన్లలోను మాకు స్టాకిస్టులు కావలెను. ఉచిత కేటలాగుకు మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి. No. 1

వాణిజ్య ప్రకటనలకు
లోక్ సత్తా
ఉత్తమ సాధనం

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

| స్థలము | తేది | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| మదనపల్లి | 28 | ఉ. 9 నుంచి మ. 12 వరకు | బృందావన్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. |
| తిరుపతి | 5 | ఉ. 9 నుంచి మ. 12 వరకు, సా. 3 నుంచి 5 వరకు | హోటల్ భీమాస్ ఏనెక్స్ లాడ్జింగ్ సెక్షన్. |
| చిత్తూరు | 6 | ఉ. 9 నుంచి మ. 12 వరకు | న్యూ అలంకార్ లాడ్జి, హైరోడ్డు. |
| ఖరగ్‌పూర్ | 4 | ఉ. 9 నుంచి 11 వరకు, సా. 3 నుంచి 5 వరకు | మెస్సర్స్. యునైటెడ్ మెడికల్ స్టోర్స్ ఎస్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్. |
| జంషెడ్‌పూర్ | 15 | ఉ. 9 నుంచి 12 వరకు, సా. 4 నుంచి 6 వరకు | మెస్సర్స్. సిటీ కెమిస్ట్స్, సాక్చి. |

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్.
48/1, రాయపేట హైరోడ్డు, మద్రాసు—4. ఫోన్: 72539
239/1, సుల్తాన్‌పేట, బెంగుళూరు సిటీ.
132/1, మహాత్మా గాంధి రోడ్డు, కలకత్తా—7.